ప్రళయబీభత్సం

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ తన అనుచర సమాజానికి ఇలా తెలియజేశారు:

«لَا تَقُومُ السَّاعَةُ حَتَّى تَخْرُجَ نَارٌ مِنْ أَرْضِ الْحِجَازِ، تُضِيءُ أَعْنَاقَ الْإِبِلِ بِبُصْرَى» (متفق عليه)

"హజాజ్ నుంచి ఆ అగ్ని ఎగసిపడకముందు ప్రళయం రాదు. ఆ అగ్నికి బస్రా నగరంలోని ఒంటెల మెడలు మెరుస్తాయి." (ముత్తఫిక్ అలైహ్)

ప్రళయానికి సంబంధించిన కొన్ని సూచనలున్నాయి. అవి కనబడిన తర్వాత విశ్వవ్యవస్థ చిన్నాభిన్నమవుతుందని ముస్లిమ్ విశ్వసిస్తాడు. అంటే, ఆకాశం చీలిపోతుంది. నక్షత్రాలు ఢీకొంటాయి. భూమి తుత్తునియలైపోతుంది. చివరకు సమస్తం సర్వనాశనమైపోతుంది. ఈ విషయమై దివ్యఖుర్ఆన్ ఇలా తెలియజేసింది:

﴿ إِذَا ٱلسَّمَآءُ ٱنشَقَّتۡ ١ ﴾ الانشقاق: ١

అనువాదం: "ఎప్పుడైతె ఆకాశం బద్దలైతుందో" (అల్ ఇన్షిఖాక్: 1)

﴿ إِذَا ٱلسَّمَآءُ ٱنفَطَرَتۡ ١ وَإِذَا ٱلۡكَوَاكِبُ ٱنتَثَرَتۡ ٢ ﴾ الانفطار: ١ - ٢

అనువాదం: "ఎప్పుడైతె ఆకాశం బద్దలవుతుందో. ఎప్పుడైతె నక్షత్రాలు రాలిపోతాయో" (అల్ ఇన్ఫితార్: 1-2)

﴿ إِذَا ٱلشَّمۡسُ كُوِّرَتۡ ١ ﴾ التكوير: ١

అనువాదం: "ఎప్పుడైతె సూర్యుడు చుట్టేయబడుతుందో" (అత్తక్వీర్: 1)

﴿ فَإِذَا ٱلنُّجُومُ طُمِسَتۡ ٨ ﴾ المرسلات: ٨

అనువాదం: "ఎప్పుడైతె నక్షత్రాలు ఆర్పేయబడతాయో" (అల్ ముర్సలాత్: 8)

﴿ إِذَا رُجَّتِ ٱلۡأَرۡضُ رَجّٗا ٤ وَبُسَّتِ ٱلۡجِبَالُ بَسّٗا ٥ فَكَانَتۡ هَبَآءٗ مُّنۢبَثّٗا ٦ ﴾ الواقعة: ٤ - ٦

అనువాదం: "భూమి మొత్తం అప్పుడు ఒక్కసారిగా తీవ్రంగా ఊపివేయబడుతుంది, పర్వ తాలు చెదరిపోయిన ధూళిరేణువుల మాదిరిగా తుత్తునియలై పోతాయి." (అల్ వాఖిఅ: 4 - 6)

﴿ يَوۡمَ تَرۡجُفُ ٱلۡأَرۡضُ وَٱلۡجِبَالُ وَكَانَتِ ٱلۡجِبَالُ كَثِيبٗا مَّهِيلًا ١٤ ﴾ المزمل: ١٤

www.uzairfalahi.com

అనువాదం: "ఇదంతా భూమీ, పర్వతాలు కంపించే రోజున జరుగుతుంది . ఆ రోజున పర్వతాలు చెల్లాచెదరై పోయి ఇసుక తిప్పలు మాదిరిగా అయిపోతాయి." (అల్ ముజమ్మిల్: 14)

﴿ وَيَسْـَٔلُونَكَ عَنِ ٱلْجِبَالِ فَقُلْ يَنسِفُهَا رَبِّى نَسْفًا ﴿١٠٥﴾ فَيَذَرُهَا قَاعًا صَفْصَفًا ﴿١٠٦﴾ لَّا تَرَىٰ فِيهَا عِوَجًا وَلَآ أَمْتًا ﴿١٠٧﴾ ﴾ طه: ١٠٥ - ١٠٧

అనువాదం: వారు నిన్ను, "ఇంతకూ, ఆ రోజున ఈ పర్వతాలు ఏమవుతాయి" అని అడుగుతారు .ఇలా చెప్పు, "నా ప్రభువు వాటిని ధూళిగా చేసి ఎగుర వేస్తాడు, భూమిని చదునైన ప్రదేశంగా చేస్తాడు .అందులో మీరు వంకరలు గాని, మిట్టపల్లాలు గాని చూడరు." (తాహా: 105-107)

﴿ وَإِذَا ٱلْبِحَارُ فُجِّرَتْ ﴿٣﴾ ﴾ الانفطار: ٣

అనువాదం: "మరియు ఎపుడైతే సముద్రాలు చీల్చబడి పారుతాయో," (అల్ ఇన్ఫితార్: 3)

﴿ وَإِذَا ٱلْبِحَارُ سُجِّرَتْ ﴿٦﴾ ﴾ التكوير: ٦

అనువాదం: "మరియు ఎపుడైతే సముద్రాలు ప్రజ్వలింపజేయబడ తాయో," (అత్తక్వీర్: 6)

﴿ يَوْمَ تُبَدَّلُ ٱلْأَرْضُ غَيْرَ ٱلْأَرْضِ وَٱلسَّمَٰوَٰتُ ۖ وَبَرَزُوا۟ لِلَّهِ ٱلْوَٰحِدِ ٱلْقَهَّارِ ﴿٤٨﴾ ﴾ إبراهيم: ٤٨

అనువాదం: "భూమ్యాకాశాల రూపాలను పూర్తిగా మార్చటం జరిగే రోజును గురించి నీవు వారిని భయపెట్టు .అద్వితీయుడూ, రౌద్రుడూ అయిన అల్లాహ్ ముందు అందరూ హాజరవుతారు." (ఇబ్రాహీమ్: 48)

﴿ يَٰٓأَيُّهَا ٱلنَّاسُ ٱتَّقُوا۟ رَبَّكُمْ ۚ إِنَّ زَلْزَلَةَ ٱلسَّاعَةِ شَىْءٌ عَظِيمٌ ﴿١﴾ يَوْمَ تَرَوْنَهَا تَذْهَلُ كُلُّ مُرْضِعَةٍ عَمَّآ أَرْضَعَتْ وَتَضَعُ كُلُّ ذَاتِ حَمْلٍ حَمْلَهَا وَتَرَى ٱلنَّاسَ سُكَٰرَىٰ وَمَا هُم بِسُكَٰرَىٰ وَلَٰكِنَّ عَذَابَ ٱللَّهِ شَدِيدٌ ﴿٢﴾ ﴾ الحج: ١ - ٢

అనువాదం: "మానవులారా !మీ ప్రభువు ఆగ్రహం నుండి మిమ్మల్ని మీరు రక్షించు కోండి .యధార్థం ఏమిటంటే, ప్రళయం నాటి భూకంపం (మహా భయంకర మైన విషయం).దానిని మీరు చూచినప్పుడు దాని స్థితి ఎలా ఉంటుందంటే పాలు పట్టే ప్రతి స్త్రీ పాలు త్రాగే తన పాపను మరచిపోతుంది, ప్రతి గర్భిణి యొక్క గర్భం పడిపోతుంది,

www.uzairfalahi.com

ప్రజలు మీకు మత్తులో ఉన్నట్లు కనిపిస్తారు, వాస్తవానికి వారు త్రాగి ఉండరు .కాని అల్లాహ్ శిక్షయే అంత తీవ్రంగా ఉంటుంది." (అల్ హజ్: 1-2)

ఈ సంఘటనలు హజ్రత్ ఇస్రాఫీల్ అలైహిస్సలామ్ తన శంఖం మొదటిసారి ఊదినప్పుడు చోటు చేసుకుంటాయి. ఈ విషయమై అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿ وَنُفِخَ فِي ٱلصُّورِ فَصَعِقَ مَن فِي ٱلسَّمَٰوَٰتِ وَمَن فِي ٱلۡأَرۡضِ إِلَّا مَن شَآءَ ٱللَّهُۖ ثُمَّ نُفِخَ فِيهِ أُخۡرَىٰ فَإِذَا هُمۡ قِيَامٞ يَنظُرُونَ ٦٨ ﴾ الزمر: ٦٨

అనువాదం: "ఆ రోజున శంఖం పూరించబడుతుంది, ఆకాశాలలో, భూమిలో ఉన్న వారు అందరూ చచ్చిపడిపోతారు, అల్లాహ్ సజీవంగా ఉంచదలచుకున్నవారు తప్ప . తరువాత రెండోసారి శంఖం పూరించబడుతుంది :అప్పుడు ఒక్కసారిగా అందరూ లేచిచూడటం ప్రారంభిస్తారు" (అల్ జుమర్: 68)

మరోచోట ఇలా సెలవీయబడింది:

﴿ فَإِذَا نُفِخَ فِي ٱلصُّورِ نَفۡخَةٞ وَٰحِدَةٞ ١٣ وَحُمِلَتِ ٱلۡأَرۡضُ وَٱلۡجِبَالُ فَدُكَّتَا دَكَّةٗ وَٰحِدَةٗ ١٤ فَيَوۡمَئِذٖ وَقَعَتِ ٱلۡوَاقِعَةُ ١٥ وَٱنشَقَّتِ ٱلسَّمَآءُ فَهِيَ يَوۡمَئِذٖ وَاهِيَةٞ ١٦ ﴾ الحاقة: ١٣ - ١٦

అనువాదం: "తరువాత ఒకసారి శంఖం ఊదబడుతుంది .భూమినీ, పర్వతాలనూ లేపి ఒకే ఒక దెబ్బతో తుత్తునియలుగా చేయటం జరుగుతుంది .ఆ రోజున జరగవలసిన సంఘటన జరుగుతుంది .ఆ రోజున ఆకాశం బ్రద్దలవుతుంది, దాని వ్యవస్థ సడలిపోతుంది." (అల్ హాఖ్ఖాహ్: 13-16)

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ చెప్పిన మాటలను హజ్రత్ అబూ హురైరా రజిఅల్లాహు అన్హు ఇలా తెలియజేశారు:

« يَقْبِضُ اللَّهُ الأَرْضَ، وَيَطْوِي السَّمَوَاتِ بِيَمِينِهِ، ثُمَّ يَقُولُ: أَنَا المَلِكُ، أَيْنَ مُلُوكُ الأَرْضِ» (البخاري)

అనువాదం: "అల్లాహ్ భూమిని పట్టుకుంటాడు. భూమిని పట్టుకుని చుట్టేసి తన చేతిలో పెట్టుకుంటాడు. "నేను మహరాజును, ఎక్కడికి వెళ్ళారు భూమిపైని రాజులందరూ?" అంటాడు." (బుఖారీ)

ప్రజలు మరణించిన తర్వాత మళ్ళీ బతికించబడతారని కూడా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ మనకు తెలియజేశారు. తమ తమ సమాధులనుంచి లేచి వస్తారు. ఈ సంఘటన హజ్రత్ ఇస్రాఫీల్ రెండవసారి శంఖం ఊదిన తర్వాత

చోటుచేసుకుంటుంది. ఆ తర్వాత ప్రజల లెక్క తీసుకోవడం మొదలవుతుంది. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా అన్నారు:

«يَصْعَقُ النَّاسُ حِينَ يَصْعَقُونَ، فَأَكُونُ أَوَّلَ مَنْ قَامَ، فَإِذَا مُوسَى آخِذٌ بِالعَرْشِ، فَمَا أَدْرِي أَكَانَ فِيمَنْ صَعِقَ» (البخاري)

అనువాదం: ప్రజలందరూ స్పృహతప్పి ఉన్నప్పుడు అందరికన్నా ముందు నేను స్పృహలోకి వస్తాను. హజ్రత్ మూసా అర్ష్ సింహాసనాన్ని పట్టుకుని నిలుచుని కనబడతారు. ఆయన స్పృహ కోల్పోయి నాకన్నా ముందే స్పృహలోకి వచ్చారా లేక అల్లాహ్ అసలు ఆయన స్పృహకోల్పోకుండా చేశాడా అన్నది నాకు తెలియదు."(బుఖారీ)

అల్లాహ్ ఇలా తెలియజేశాడు:

﴿ يَوْمَ يَبْعَثُهُمُ ٱللَّهُ جَمِيعًا فَيُنَبِّئُهُم بِمَا عَمِلُوٓاْۚ أَحْصَىٰهُ ٱللَّهُ وَنَسُوهُۚ وَٱللَّهُ عَلَىٰ كُلِّ شَيْءٍ شَهِيدٌ ٦ ﴾ المجادلة: ٦

అనువాదం: "అల్లాహ్ వారందరినీ మళ్లీ బ్రతికించి లేపి వారేమేమి చేసివచ్చిందీ వారికి తెలియజేసే రోజున (వారికి అవమానభరితమైన శిక్ష పడుతుంది). వారు మరచిపోయారు కాని, అల్లాహ్ వారు చేసినవన్నీ ఒక్కొక్క దానిని లెక్కబెట్టి భద్రంగా ఉంచాడు. అల్లాహ్ అన్నీ తెలిసినవాడు." (అల్ ముజాదలా: 6)

శరీరాలకు ఆత్మను కలుపడం జరుగుతుంది. ప్రజలు ప్రపంచంలో ఉన్నమాదిరిగా అయిపోతారు. కాఫిర్లు (తిరస్కారులు), మునాఫికులు (కపటులు) ఇలా అంటారు:

﴿ قَالُواْ يَٰوَيْلَنَا مَنۢ بَعَثَنَا مِن مَّرْقَدِنَاۜۗ هَٰذَا مَا وَعَدَ ٱلرَّحْمَٰنُ وَصَدَقَ ٱلْمُرْسَلُونَ ٥٢ ﴾ يس: ٥٢

అనువాదం: "అరే, మనల్ని మన పడకల నుండి లేపి ఎవరు నిలబెట్టారు?" అని అంటారు. "ఇది దయామయుడైన అల్లాహ్ వాగ్దానం చేసిన విషయమేదైవప్రవక్తల మాట పూర్తిగా నిజమే" (యాసీన్: 52)

అప్పుడు విశ్వాసులు ఇలా అంటారు:

﴿ هَٰذَا مَا وَعَدَ ٱلرَّحْمَٰنُ وَصَدَقَ ٱلْمُرْسَلُونَ ٥٢ ﴾ يس: ٥٢

అనువాదం: "ఇది దయామయుడైన అల్లాహ్ వాగ్దానం చేసిన విషయమేదైవప్రవక్తల మాట పూర్తిగా నిజమే" (యాసీన్: 52)

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా అన్నారు:

www.uzairilahi.com

«يُبْعَثُ كُلُّ عَبْدٍ عَلَى مَا مَاتَ عَلَيْهِ» مسلم

అనువాదం: "ప్రతి మనిషి దేనిపై మరణించాడో దానిపైనే లేపబడతాడు" (ముస్లిమ్)

బహుదైవారాధకులు మరణానంతర జీవితాన్ని తిరస్కరించేవారు. వారి ఈ మాటలను అల్లాహ్ తన గ్రంథంలో ఇలా ప్రస్తావించాడు:

﴿ أَءِذَا مِتْنَا وَكُنَّا تُرَابًا ۖ ذَٰلِكَ رَجْعٌ بَعِيدٌ ﴿٣﴾ ﴾ ق: ٣

అనువాదం: "మేము మరణించి మట్టిలో కలిసిన తర్వాత మళ్ళీ లేపబడడం బుద్ధికి అందనిది" (ఖాఫ్: 3)

మరోచోట ఇలా తెలియజేశాడు:

﴿ وَقَالُوا مَا هِيَ إِلَّا حَيَاتُنَا الدُّنْيَا نَمُوتُ وَنَحْيَا وَمَا يُهْلِكُنَا إِلَّا الدَّهْرُ ۚ وَمَا لَهُم بِذَٰلِكَ مِنْ عِلْمٍ ۖ إِنْ هُمْ إِلَّا يَظُنُّونَ ﴿٢٤﴾ ﴾ الجاثية: ٢٤

అనువాదం: వారు ఇలా అంటారు, "జీవితం అంటే కేవలం మన ఈ ప్రాపంచిక జీవితం మాత్రమే. ఇక్కడే మన మరణం, ఇక్కడే మన జీవనం. కాల పరిభ్రమణం తప్ప, మనలను ఏదీ చంపలేదు." వాస్తవంగా ఈ విషయానికి సంబంధించిన జ్ఞానమేదీ వారివద్ద లేదువారు కేవలం ఊహ ఆధారంగా ఈ మాటలు అంటున్నారు. (అల్ జాసియా: 24)

ముష్రిక్కులు ప్రళయాన్ని తిరస్కరించేవారు. అల్లాహ్ వారి అభిప్రాయాలను ఖండించాడు. అల్లాహ్ వారిని మొదట ఎలా పుట్టించాడో అదేవిధంగా వారి ప్రాణాలు తీసి మళ్ళీ బతికించగల శక్తిమంతుడని స్పష్టం చేశాడు. అందువల్లనే ఇలా తెలియజేశాడు:

﴿ وَاللَّهُ أَنبَتَكُم مِّنَ الْأَرْضِ نَبَاتًا ﴿١٧﴾ ثُمَّ يُعِيدُكُمْ فِيهَا وَيُخْرِجُكُمْ إِخْرَاجًا ﴿١٨﴾ ﴾ نوح: ١٧ - ١٨

అనువాదం:

"అల్లాహ్ మిమ్మల్ని భూమినుండి చిత్రవిచిత్రంగా మొలిపించాడు, తరువాత ఆయన మిమ్మల్ని ఈ భూమిలోకే తిరిగి తీసుకుపోతాడు, మళ్లీ దానినుండే ప్రత్యేక విధానంతో మిమ్మల్ని బయటకు తీసి నిలబెడతాడు." (నూహ్: 17-18)

బుద్ధివివేకాలతో ఆలోచించినా, ఒక వ్యక్తి తన జీవితాంతం దౌర్జన్యాలు, దుర్మార్గాలు, నేరాలు చేసినా అతడికి చేసిన పనులకు శిక్షపడకపోవడం అనేది హేతుబద్ధంగా నిలబడే విషయం కాదు. మనిషి ఆచరణలకు తగిన బహుమానం లేదా శిక్ష పడకపోవడం అనేది న్యాయసూత్రాలకు విరుద్ధం. అల్లాహ్ న్యాయస్వరూపుడు. ఆయన

www.uzairalahi.com

న్యాయం చేయడని భావించడం అవివేకం. అందుకే అల్లాహ్ తన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ తో ఇలా అన్నాడు:

﴿ زَعَمَ ٱلَّذِينَ كَفَرُوٓاْ أَن لَّن يُبۡعَثُواْۚ قُلۡ بَلَىٰ وَرَبِّي لَتُبۡعَثُنَّ ٧ ﴾ التغابن: ٧

అనువాదం:

"అవిశ్వాసులు తాము మరణించిన పిదప మళ్లీ లేపబడటం అనేది ఎంత మాత్రం జరగదు అని పెద్ద సవాలు విసిరారు. వారితో ఇలా అను, "కాదు, నా అల్లాహ్ సాక్షిగా ! మీరు తప్పకుండా లేపబడతారు. తరువాత, మీరు ప్రపంచంలో ఏమేమి చేశారో అదంతా మీకు తప్పకుండా తెలియజేయటం జరుగుతుంది .ఇలా చేయటం అల్లాహ్ కు చాల సులభం." (అత్తగాబూన్: 7)

అల్లాహ్ తాను మానవులను మళ్ళీ బతికిస్తానని ఖచ్చితంగా తెలియజేశాడు. ఇందులో నా ప్రభువు సాక్షిగా అనే మాటలు నిస్సందేహంగా జరుగుతుంది జాగ్రత్త అనే హెచ్చరికతో ఉన్న మాటలు. అల్లాహ్ మానవులను మళ్ళీ బతికించి వారి చిన్నాపెద్ద ఆచరణల లెక్క తీసుకుంటాడు.

* * *

www.uzairfalahi.com